క్లుప్తంగా

బీజేపీ నుంచి పోటీకి ఏడుగురు దరఖాస్తు



నారాయణపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేసేందుకు నారాయణపేట నియోజకవర్గం నుంచి తమకు అవకాశం కల్పించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఏడుగురు రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శనివారం దరఖాస్తు చేసుకున్నారు. వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రతంగ్పాండురెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు లక్ష్మి, కౌన్సిలర్ సత్యరఘుపాల్‌రెడ్డి, మరికల్ నుంచి రిటైర్డ్ టీచర్ రాఘవేంద్రరెడ్డి, ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకుడు అయ్యప్ప, కోయిలకొండ మండలం అంకిళ్లకు చెందిన అంజియాదవ్ ఉన్నారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు మరో దరఖాస్తు చేశారు.

ఆర్థిక సాయం అందజేత



నర్వ: మండల కేంద్రానికి చెందిన కొండలక్ష్మయ్యశెట్టి ఆకస్మికంగా మృతిచెందడంతో శనివారం మాజీ విండో చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి బాధిత కుటుంబానికి పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయంగా రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అజిత్ సింహారెడ్డి, ఆర్యవైశ్యసంఘం నాయకులు ఈశ్వరయ్య, వెంకటేష్‌శెట్టి, నరేష్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి నిర్మాణం సరే స్థలం అభ్యంతరం



మక్తల్: పట్టణంలో బీమా కాల్వ సమీపంలో నూతనంగా 150 పడక ఆస్పత్రి నిర్మాణం చేసేందుకు స్థలం సక్రమంగా లేదని ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర బీజేపీ కార్యవర్గసభ్యుడు కొండయ్య అన్నారు. శనివారం మక్తల్ సమీపంలో 919 సర్వే నంబర్‌లో ఆస్పత్రి నిర్మాణం చేసేందుకు మంత్రి హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి భూమిపూజ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని డిమాండ్ చేశారు. స్థల విషయంలో పునరాలోచన చేయాలని లేదంటే కలెక్టర్ కోయ శ్రీహర్షకు స్థలం అభ్యంతరం ఉందని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి మంజూరు గెజిట్ పత్రాలు బయట పెట్టకపోవడంతో అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. మక్తల్ నుంచి 4కిలో మీటర్ల దూరంలో ఉందని రోగులకు అందుబాటులో లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీ, వైస్ చైర్మన్ అఖిలరెడ్డి, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, కౌన్సిలర్ కౌసల్య, బీజేపీ కన్వీనర్ కర్నిస్వామి, రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జున్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలి

ఆత్మకూర్: సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. బీసీ, ఎస్సీ వసతిగృహాల్లో విద్యార్థులకు నాలుగు నెలలుగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రమేష్, శంకర్, శేఖర్, సాయితేజ పాల్గొన్నారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

ఆత్మకూర్: మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజుగౌడ్, పేట డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, రేయిన్‌బో విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సికింద్రాబాద్‌లో నియోజకవర్గ నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అధికార బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అయ్యూబ్ ఖాన్, నర్సింహులు, మహేందర్‌రెడ్డి, పరమేష్, అరుణ్‌కుమార్, కేశవ్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు



ఊట్కూర్‌లో..



మద్దూరులో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

మద్దూరు: మండల కేంద్రంలోని పాతబస్టాండ్ ఆంజనేయస్వామి ఉత్సవాలు అలయకమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు జల్దిబిందెతో కొత్తబస్టాండ్, ఎంపీడీఓ కార్యాలయం, ఆంజనేయస్వామి, పంచాయతీ కార్యాలయం మీదుగా స్వామివారి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. జల్ది బిందె ఊరేగింపు అనంతరం హన్మేష్‌చారి, మధుసూదన్‌చారి ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు శివరాజ్, బుగ్గప్ప, కాశప్ప, ముష్టి నర్సింహులు, మల్లికార్జున్, అంబర్‌నాథ్, బాల్‌రాజ్, రాజు, విజయ్, రమేష్, విజయ్, కృష్ణ, తిరుమలప్ప, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లిలో శ్రీ ఆంజనేయస్వామివారి జల్దిబిందె మహోత్సవ కార్యక్రమం శనివారం గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. శ్రావణమాస చివరి శనివారం గ్రామం నుంచి స్వామివారిని పల్లకీలో కృష్ణా నదికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా స్వామివారిని ఆలయానికి చేర్చి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

నారాయణపేట రూరల్: మండలంలోని అభంగాపూర్ పంచాయతీ నెమళ్లపల్లిలో శ్రీ కనకాద్రి లక్ష్మినర్సింహాస్వామివారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాస చివరి శనివారం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఉదయం పల్లకీసేవా, జల్దిబిందె, అభిషేకం, అలంకరణ తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్‌లో లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారికి శ్రావణమాసం చివరి శనివారం కృష్ణానది నుంచి జల్దిబిందెను తీసుకొచ్చారు. అంతకుముందు స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా కృష్ణానదికి తీసుకెళ్లి నదినీటితో ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. సర్పంచ్ మహాదేవమ్మ, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, వెంకటేష్, భక్తులు చిదానంద్, వెంకటేష్ పాల్గొన్నారు.

ధన్వాడ: శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని మండలంలోని అన్ని ఆలయాల్లో భక్తులు పూజలుచేశారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అలాగే హన్మన్‌పల్లిలో ఆలయంలో స్వామివారికి సింధూరం, తమలపాకులతో పూజలు చేశారు.

మక్తల్: మండలంలోని సామాన్‌పల్లిలో చివరి శనివారం శ్రావణమాసం సంసందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో జెడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయం నుంచి స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి కృష్ణానదిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంటకన్న, ఉప సర్పంచ్ పుష్పలత పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని సమస్తాపురంలో శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా జల్దిబిందె కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ లింగేశ్వర ఆలయం నుంచి భజనలు చేస్తూ జల్దిబిందెను తీసుకొచ్చి ఆంజనేయస్వామివారికి జలాభిషేకం నిర్వహించారు. సర్పంచ్ మాణిక్యమ్మ, ఎంపీటీసీ విజయలక్ష్మీ, నాయకులు భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో..



మక్తల్‌లో..



మక్తల్‌లో ఆలయంలో పూజలు చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ



కృష్ణాలో..

గణేష్ మండపానికి భూమి పూజ



మరికల్: మండల కేంద్రంలోని హరిజన్‌వాడలో నూతనంగా నిర్మిస్తున్న గణేష్ మండపానికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శివ, కమల్ మాట్లాడుతూ దాతల సహకారంతో గణేష్ మండపం నిర్మించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్నిహంగులతో మండపం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాజు, శ్రీను, వెంకటేష్, రాము, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి రామలింగేశ్వర ఉత్సవాలు ప్రారంభం

ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలో శ్రీరామలింగేశ్వరస్వామి ఉత్సవాలు ఈనెల 10నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం బిందెసేవా, సోమవారం ఉదయం అగ్నిగుండం, సాయంత్రం రథోత్సవం, మంగళవారం స్వామివారికి పల్లకిసేవా, బుధవారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు ఆయా గ్రామాల భక్తులు హాజరు కావాలని కోరారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలి



ఆస్పత్రిలో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కోస్గి: మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారి వెడల్పుపనుల్లో భాగంగా నిర్మిస్తున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం రామాలయం నుంచి సయ్యద్‌పహాడ్ వరకు చేపట్టినరోడ్డు వెడల్పు పనుల్లో చేపట్టిన డ్రెయినేజీ పనులను త్వరగా పూర్తిచేసి, రోడ్డుపనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అంతకుముందు నూతన ప్రభుత్వ ఆస్పత్రి భవననిర్మాణ పనులను పరిశీలించారు. చివరిదశలో ఉన్న పనులన్నింటిని పూర్తిచేయాలని, త్వరలోనే మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. స్థానిక వైద్యులతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చేరోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అలాగే శ్రావణమాస చివరి శనివారాన్ని పురస్కరించుకొని మండలంలోని నందిపాడ్ ఆంజనేయస్వామి ఉత్సవాల్లో, కొత్తపల్లి మండలంలోని అల్లీపూర్‌లోని తిరుమలదేవుని జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మ్యాకల రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకట్‌నర్సింహులు, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేష్, రాస్నం బాల్‌రాజ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలు ఇవ్వొద్దు

నారాయణపేట: పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాకు సాగునీరు వస్తుందని అధికార పార్టీ నాయకులు రైతులకు మోసపూరిత హామీలు ఇవ్వొద్దని, ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం అసాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్ ఎండీ సలీం విమర్శించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్తుండగా జిల్లాలో కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు ముందస్తు అరెస్టులుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కోట్ల రవీందర్‌రెడ్డి, పుర కౌన్సిలర్‌లను పోలీసులు అరెస్టులుచేసి ఆయాస్టేషన్లకు తరలించడంతో వారు మాట్లాడారు.. ఈ నెల 16న వెటరన్ పేరుతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అధికారికంగా ప్రారంభిస్తున్నామని చెబుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లరూపాయల ప్రజాధనాన్ని వృథాచేస్తుందని ఆరోపించారు. సాగునీరు పేరుతో ఓట్లు దండుకోవడానికి జిమ్మిక్కులు చేస్తున్నారని, ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టును సందర్శించగా లేనిది కాంగ్రెస్ నాయకులు ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్తుంటే ప్రభుత్వం దుర్మార్గంగా అడుకుని పోలీసులతో అక్రమ అరెస్టులు చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



కౌన్సిలర్ సలీంను పేట పీఎస్‌కు తరలించిన పోలీసులు

వ్యవసాయ కూలి రేట్లను సవరించండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అమరచింత: వ్యవసాయ కూలి రేట్లను సవరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు అజయ్ కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక తహసీల్దార్ చాంద్‌పాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 చట్టం ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల జీఓను సవరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. రాష్ట్ర జనాభాలో వ్యవసాయ కూలీలు 32శాతం ఉన్నారని, ప్రస్తుతం నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో వ్యవసాయ కూలీలకు రేట్లు పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహేందర్, బెక్కం విష్ణు, రమేష్, లక్ష్మణ్, దిలీప్, హన్మంతు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్: నియోజకవర్గంలోని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అభివృద్ధి పనులుచేస్తున్న ప్రజాక్షేత్రంలో ఉంటున్న ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌చైర్మన్ నర్సింహాగౌడ్ హెచ్చరించారు. శనివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. మక్తల్‌లో శుక్రవారం ఫామ్ హౌజ్ నాయకులు వర్కటం జగన్నాథ్‌రెడ్డి, బీకే ఆర్‌ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవికుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ గడ్డం పల్లి హన్మంతు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు సరికాదన్నారు. మక్తల్ నియోజకవర్గంలో పని చేస్తుడటంతో మూడు సార్లు గెలిపించారని, మళ్లీ ఈసారి విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాగనూర్ జెడ్పీటీసీ వెంకటయ్య, మాజీ మార్కెట్‌చైర్మన్ రాజే ష్‌గౌడ్, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, కావలి తాయప్ప, గోవదర్ధన్, శంషోద్దిన్, అన్వర్, కావలి శ్రీహరి, అమరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చిన్నహ్మంతు, నర్సింహారెడ్డి, రాంలింగం, నేతాజీరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ఆత్మకూర్: మండలంలోని మూలమల్లకు చెందిన బండలయ్య-సువర్ణ కుమారుడు ప్రశాంత్, కురుమూర్తి-లలిత కూతురు రోషిణి నీట్‌లో సత్తా చాటి ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మూలమల్ల అంబేద్కర్ సంఘం నాయకులు విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మన్యం, బాలకిష్టన్న, సుధాకర్, రాజు, దేవదాసు, శ్రీను, సురేష్, వెంకటన్న పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత



కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన కుర్వ లింగప్ప ఇటీవల తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. కాగా బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్‌ఐ విజయభాస్కర్ సీఈఐఆర్ ద్వారా ఫోన్ గుర్తించారు. సెల్‌ఫోన్ యజమానికి శనివారం అందించడంతో పోలీస్‌సేవలు ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి రావడం శుభపరిణామమని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

మరికల్: ప్రగతిభవన్ ముట్టడికి తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్ట్‌చేశారు. శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న నాయకులను వారి ఇంటివద్దకు వెళ్లి అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు కృష్ణయ్య, రఘు, అంజిరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఉచితంగా ఎరువులు, అర్హులైన వారందరికీ దళితబంధు, రేషన్‌కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సమస్యలపై ప్రగతిభవన్ ముట్టడి చేపట్టినట్లు తెలిపారు.



కాళోజీకి ఘన నివాళి



నారాయణపేటలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శేర్‌కృష్ణారెడ్డి



మద్దూరులో..

నారాయణపేట రూరల్ : తెలంగాణ గర్వంగా తలెత్తుకుని నిలిచేలా వాడుకభాషను తనదైన ముద్రతో బతికించిన ప్రజా ఉద్యమ ప్రతిధ్వని కాళోజీ అని తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మార్సీకార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆశయాలను కొనియాడారు. అదేవిధంగా భాషా పండితుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో కాళోజీ జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో నర్సింహ, కిశోర్, దూసాసీతారాములు, గుంపుబాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్, విశ్వనాథ్‌రెడ్డి, రుద్రసముద్రం రాములు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజీ జయంతిని శనివారం ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజాసంఘాల నాయకులు కృష్ణ, దాసు, పొన్నయ్య, సురేష్, గౌతమ్, సంజీవ్‌కుమార్, శంకర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన



బతుకమ్మతో సమగ్రశిక్ష ఉద్యోగులు

నారాయణపేట రూరల్: సమగ్రశిక్ష ఉద్యోగులు ఐదోరోజు తమ నిరసన వ్యక్తం చేశారు. స్థానిక వివేకానంద మున్సిపల్‌పార్క్ వద్ద శనివారం రిలేదీక్షలలో భాగంగా పూలతో బతుకమ్మను చేసి బొడ్డెమ్మలు వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా తపస్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం, కాంగ్రెస్ నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్లతరబడి వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని, మినిమం టైంస్కేల్ ఇవ్వడం లేదని వాపోయారు. ఉద్యోగభద్రత కల్పించి, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రసూతి సెలవులు కేటాయించాలని, మృతిచెందిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహ, రఘుపాల్, సలీం, జేఏసీ నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్, మహిపాల్, సరస్వతి, వెంకట్రాములు, అరుణ, స్వాతి, రవిప్రకాష్, ఆరీఫ్‌అహ్మద్, కరీష్మ పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం

ఆత్మకూర్: కోర్టు కేసుల పరిష్కారానికి రాజీమార్గమే రాజమార్గమని మున్సిఫ్ కోర్టు ఇన్‌చార్జ్ జడ్జి వై.జానకి అన్నారు. పట్టణంలోని మున్సిఫ్ కోర్టులో శనివారం మెగా లోక్ అదాలత్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్షణికావేశానికి లోనై కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరగడం వల్ల సమయం వృథా అవుతుందన్నారు. లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులకు సంబంధించి రూ.10.21లక్షల జరిమానా విధించగా, 634 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వై.తిప్పారెడ్డి, జీకే రాములు, న్యాయవాదులు శంకర్‌లింగం, నారాయణగౌడ్, దివాన్జీ అశోక్‌కుమార్, గంగాధర్‌గౌడ్, రామేశ్వర్‌రెడ్డి, బీవీ రత్నం, విజయభాస్కర్‌రెడ్డి, ముక్తేశ్వర్, ఏపీ రాజేందర్, కృష్ణ, కిశోర్, విజయ్‌కుమార్, అశోక్‌గౌడ్, అబ్రహం, మన్యం, వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లను పంపిణీ చేస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

మాగనూర్: మండలంలోని వర్కూర్‌లో ఉన్నతపాఠశాల బాలికలకు శనివారం వీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ వర్కటం జగన్నాథ్‌రెడ్డి సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం వర్కూర్‌నుంచి మాగనూర్ పాఠశాలకు వెళ్లే బాలికలు కాలినడకన వెళ్తున్నారని తెలిసి వారికి సైకిళ్లను పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్నిప్రభుత్వ పాఠశాలల్లో ఆయాగ్రామాల నుంచి పాఠశాలలకు వెళ్లే బాలికలకు రూ. 65లక్షలు వెచ్చించి పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణయ్య, నర్సింహ, రాము, కిష్టారెడ్డి, వాబయ్య, నాగప్ప, తిమ్మయ్య, తాయప్ప, నర్సింహులు, రవి, అంజప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.